నాలుగో రోజూ సజావుగా..

'పది' వార్షిక పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23: పదో తరగతి పరీక్షలు శనివారం నాలుగో రోజు సజావుగా జరిగాయి. మెదక్ జిల్లావ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాల్లో 10,300 మంది విద్యార్థులకు 10, 278 మంది హాజరయ్యారని, ప్రైవేట్ విద్యార్థులు 25 మందికి 21 మంది జిల్లాలో 99.79 శాతం డీఈవో రాధా కిషన్ తెలిపారు. కొల్చారం, చిలిపిచెడ్, కౌడిపల్లి, రామాయంపేట, నిజాంపట, నర్సాపూర్ మండలాల్లోని 19 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టిందన్నారు.

తైబజార్ వేలం

నిజాంపేట, మార్చి 23: నిజాంపేట పంచాయతీ కార్యాలయంలో 2024-25కు తైబజార్ వేలాన్ని పంచాయతీ కార్యదర్శి నర్సింహులు శనివారం నిర్వహించారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పాల్గొన్నారు. ఆనరాసి పోశయ్య రూ. 1.66లక్షలు పలికి తైబజార్‌ను దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈసారి తక్కువ పలకడంతో ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్యదర్శి తెలిపారు. వేలంపాటలో తహసీల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేశ్, కారోబార్ కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

'కల్యాణ లక్ష్మి' పంపిణీ

నిజాంపేట, మార్చి 23: నిజాంపేట లోని తహసీల్ కార్యాలయంలో లబ్ధిదారులకు తహసీల్దార్ సురేశ్‌కుమార్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ గంగధర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

తహసీల్ ఆఫీస్‌లో

ఆర్డీవో తనిఖీ

నిజాంపేట, మార్చి 23: నిజాంపేట లోని తహసీల్ కార్యాలయంలో మెదక్ ఆర్డీవో రమాదేవి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాతో పాటు కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నందిగామ పాఠశాలలో పోలింగ్ కేంద్రం 107 ధ్వంసమైనందున, అదే పాఠశాలలో పక్కనే ఉన్న మరో గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేశ్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, ధరణి ఆపరేటర్ రవి సిబ్బంది ఉన్నారు.

ఉదయం నుంచి రాత్రి వరకు

గ్రంథాలయాల సేవలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23: ఉద్యోగ నియమాకలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలు అందిస్తున్నదన్నారు. ఉద్యోగాల నియామకాల దృష్ట్యా పాఠకుల విజ్ఞప్తితో శుక్రవారం సెలవు రోజు అయినప్పటికీ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంచుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లోని శాఖ గ్రంథాలయాలు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటాయన్నారు. ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చేగుంట, మార్చి 23 : చేగుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. చేగుంటలో వందన వైన్స్ సమీపంలో శనివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి (60 నుంచి 70 ఏండ్లు) అనారోగ్య కారణంతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. నలుపు రంగు టీషర్ట్, పైన కాషాయం శాలువా కప్పుకొని ఉన్నట్లు తెలిపారు. ఈవో నాగభూషణం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన వ్యక్తులు 8712657936 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

శివ్వంపేట, మార్చి 23 : ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..

శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామ సమీపంలోని మహి గ్రానైట్ కంపెనీలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అమిత్ (30) విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు పనికి వెళ్లి రాత్రి 10 గంటలకు పని ముగించుకుని కాలినడకన దొంతికి వెళ్తున్నాడు. ఇంతలో ప్రవీణ్ బైక్ అజాగ్రత్తగా నడిపి అమిత్‌ను ఢీ కొట్టాడు. దీంతో అమిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి షేక్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

మెదక్ మున్సిపల్ కార్యాలయం

ఆస్తి పన్ను చెల్లిస్తున్న వలిషా మసీదు కమిటీ సభ్యులు

పట్టణంలో ఏర్పాటు చేసిన 90 శాతం వడ్డీ మాఫీ ప్లెక్సీ

వారం రోజులే గడువు

- మెదక్ మున్సిపాలిటీలో వంద శాతం పన్నుల వసూళ్లే లక్ష్యం
- నేటికి 73 శాతానికి పైగా వసూళ్లు
- పట్టణాభివృద్ధికి సహకరించాలి
- కమిషనర్ జానకీరామ్‌సాగర్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23 : వంద శాతం ఆస్తిపన్ను వసూళ్లే లక్ష్యంగా మెదక్ బల్దియా ముందుకెళ్తున్నది. ఆర్థిక సంవత్సరం వారం రోజుల్లో ముగియనుండడంతో బల్దియా అధికారులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో ఇంటి పన్ను వసూలు చేసేందుకు బల్దియా అధికారులు పట్టణ ప్రసార మాధ్యమాలు, వాహనాల్లో లౌడ్ స్పీకర్లతో ప్రచారం చేస్తున్నారు. మిగిలిన వారం రోజుల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెదక్ మున్సిపాలిటీ 2018-19లో వంద శాతం, 2019-20లో 96 శాతం, 2020-21లో 98శాతం, 2021-22లో 92శాతం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 88 శాతం ఆస్తి పన్ను వసూలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం వసూలయ్యేలా అధికారులు చర్యలు తీసుకుని ముందుకెళ్లుతున్నారు.

లక్ష్యం రూ.5.10 కోట్లు

మెదక్ పట్టణంలో 32 వార్డుల్లో నివాస గృహాలు, వ్యాపార వాణిజ్య సముదాయలు కలిపి 11,906 ఉన్నాయి. మొత్తం పన్ను రూ.5.10 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ.3 కోట్ల 72 లక్షలు వసూలైయ్యాయి. మిగతా రూ. 1.37 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంది. ఆస్తి పన్నుతోపాటు బకాయిలు ఉన్న వారికి ఇదివరకే నోటీసులు ఇచ్చారు. మొండి బకాయిల విషయంలో 50 మందికి నోటీసులు, 15 మందికి రెడ్ నోటీసులు జారీ చేశారు. అయినా స్పందించకుంటే వ్యాపారా సముదాయాలు, నివాస గృహాలైన సీజ్ చేస్తామని మున్సిపల్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ

2022-23 నాటికి ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీతో ఈనెల 31 వరకు బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సకాలంలో చెల్లించాలి

ఆస్తి పన్నుదారులు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి. ఆర్థిక సంవత్సరం ఈనెల 31తో ముగియనుండడంతో ఆ లోపే పన్నులు చెల్లించాలి. చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నేటికి 73 శాతానికి పైగా వసూలయ్యాయి. వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేస్తాం.

- జానకీరామ్ సాగర్, మెదక్ మున్సిపల్ కమిషనర్

బీజేపీయేతర ప్రభుత్వాలపై దాడులు ఆపాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు

మెదక్ మున్సిపాలిటీ/ నర్సాపూర్, మార్చి 23: రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగ వ్యవస్థలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడులు ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై తీవ్రమైన దాడులు చేస్తున్నదన్నారు. అవినీతి పేరుతో ప్రతిపక్ష, రాష్ట్ర ప్రభు త్వ నేతలపై ఈడీ పేరుతో దాడులు చేస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వాన్ని రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు న్యాయవ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకుంటుందని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, గీత, లచ్చాగౌడ్, షౌకత్, ఆశయ్య, సత్యం, రాణి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుకుందాం: సీఐటీయూ

బీజేపీ పాలన నుంచి దేశాన్ని కాపాడుకునే సమయం ఆసన్నమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించి భగత్‌సింగ్‌తోపాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ప్రాణాలు అర్పించారన్నారు. నేడు మతోన్మాద బీజేపీ చేతిలో దేశం మగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దాడిగా నరేశ్, శ్రీకాంత్, నరేశ్, కుమార్, మైపాల్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో బీజేపీకి వ్యతిరేకంగా సీపీఎం నాయకుల నిరసన

నర్సాపూర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

'టెట్' ఫీజు తగ్గించాలి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23: ఉపాధ్యాయ అర్హత పరీక్ష దరఖాస్తు రుసు రూ. వెయ్యి పెంచడంపై ప్రభుత్వం పునరాలోచించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. 2011 నుంచి 2019 వరకు టెట్ ఫీజు రూ.200 ఉండేదన్నారు. ఇప్పుడు ఆన్‌లైన్ పేరిట ప్రభుత్వం ఒకేసారి రూ. వెయ్యికి పెంచడం సరికాదన్నారు. ఫీజు పెంపు నిరుద్యోగ అభ్యర్థులకు ఆర్థికంగా ఇబ్బందని, ప్రభుత్వం మరోసారి ఆలోచించి ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా పరిశ్రమ మేనేజర్ కృష్ణమూర్తి

చిన్నశంకరంపేట, మార్చి 23 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమశాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. శనివారం చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామ శివారులోని కావేరి పరిశ్రమలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం పరిశ్రమ ఉద్యోగలతో ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పరిశ్రమ సిఈవో కుషాంగ్‌గుప్తా, మేనేజర్లు తేజేశ్వర రావు, నారాయణగుప్తా, పరమేశ్వర్‌రంగు, అశోక్‌శర్మ, అరుణ్‌కేష్‌శర్మ, సతీశ్, నవీన్, దవ్లత్‌సింగ్, సంతోష్‌గౌడ్, స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కౌశల్‌శర్మ పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికారిగా ప్రతినిధిగా నర్సింగ్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23 : బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా పాండాల నర్సింగ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా రాహుల్‌ను నియమిస్తూ శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్‌పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ఎన్ఎన్ రెడ్డి, నాయకులు మధు, సన్ని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

రామాయంపేట, మార్చి 23: కోనాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెర శ్రీనివాస్, తేజస్విని కూతురు గాయత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. గాయత్రి తాత, నానమ్మ నారాయణ, లక్ష్మి ఉన్నారు.

జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించాలి

మెదక్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్‌చారి

మెదక్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): జర్నలిస్టుల డిమాండ్లను కేంద్రం పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్‌చారి డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) పిలుపు మేరకు షాహిద్ భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం మెదక్ పోస్టాఫీస్ వద్ద నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీడియా సమస్యలను పరిష్కరించడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టుల భద్రతకు కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. జర్నలిస్టుల కోసం వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలన్నా రు. బీజేపీ అధ్యక్షుడు నాయని ప్రసాద్, కాంగ్రెస్ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులుగౌడ్‌కు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నాగరాజు, దాడుల వ్యతిరేక కమిటీ రాష్ట్ర సభ్యుడు మిన్పూర్ శ్రీనివాస్, ఐజేయూ మాజీ సభ్యులు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఫారూక్ హుస్సేన్, నాయకులు సుమన్, ఫసీయొద్దీన్, మురళీధర్, చింతల రమేశ్, సిద్ధేశం, రామన్న, గిరి, సుధాకర్, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, చంద్రశేఖర్, వసీం పాల్గొన్నారు.

మ్యారేజ్ ధ్రువీకరణ సర్టిఫికెట్ అందజేత

నర్సాపూర్ కోర్టులో దంపతులను మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేస్తున్న సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, మార్చి 23 : తమ పెళ్లి రిజిస్ట్రేషన్‌లో ఇబ్బందులు ఎదురవడంతో న్యాయ సాయం కోసం ఆశ్రయించిన దంపతులకు మ్యారేజ్ ధ్రువీకరణ సర్టిఫికెట్‌ను జూనియర్ సివిల్ జడ్జి అనిత శనివారం అందజేసింది. శనివారం లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో కోర్టులో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. మిట్టపల్లి వెన్నెల, మిట్టపల్లి హరీశ్ తమ మారేజ్ రిజిస్ట్రేషన్‌లో ఇబ్బందులు ఎదురవడంతో న్యాయ సహాయం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయించారు. ఈ దంపతులకు స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ ద్వారా ధ్రువీకరణ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అనిత మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంతాల్లో ఆడపిల్లలకు 18 ఏండ్లు నిండకుండా పెళ్లిళ్లు చేస్తే చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ ద్వారా కులాంతర వివాహాలు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి అస్కారం ఉంటుందన్నారు. స్థిరాస్తుల కొనుగోలు, అమ్మకాలు జరిపినప్పుడు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ తప్పనిసరన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూపారాణి, ఆర్ఐ ఫైజల్, కోర్టు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీలో స్థాయీ సంఘాల సమావేశం

జడ్పీ స్థాయీ సంఘా సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 23 : వివిధ అంశాలపై జడ్పీ స్థాయీ సంఘ సమావేశాన్ని జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ హేమలతా గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, ఆర్‌అండ్ బీ, నీటిపారుదల, విద్యుత్‌శాఖ అధికారుల తో సమావేశమయ్యారు. సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిప్యూటీ సీఈవో రంగచారి, జడ్పీటీసీలు విజయ్‌కుమార్, సౌందర్యలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం : కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు

చిలిపిచెడ్ (కొల్చారం), మార్చి 23: గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. శనివారం కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో పొలాలకు వేస్తున్న మట్టిరోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల పని వేళలు, కొలతల ప్రకారం పరిమాణం, సగటు వేతనం, గురించి అవగాహన కల్పించారు. ఉపాధి హామీ కూలీలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును అమ్ముకోకుండా, ఎలాంటి బహుమతులు తీసుకోకుండా వినియోగించుకోవాలని సూచించారు. కూలీలకు ఓటు ప్రాముఖ్యతను వివరించి, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు, ఏపీవో మహిపాల్‌రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విఠల్, గ్రామ కార్యదర్శి ఫణీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కుష్టు' నిర్ధారణ సర్వే

- ఇప్పటి వరకు జిల్లాలో 1,48,466 గృహాల సందర్శన
- 767 అనుమానిత వ్యక్తుల గుర్తింపు

రంగంపేట పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు

మెదక్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లా వ్యాప్తంగా కుష్ఠు వ్యాధిగ్రస్తుల సర్వే కొనసాగుతున్నది. ఈ నెల 13 నుంచి 27 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుష్టు వ్యాధి సర్వే చేయనున్నారు. ఈ సర్వేలో ఆశ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కుష్ఠు వ్యాధి అనుమానిత వ్యక్తుల వివరాలు నమోదు చేసుకుని దవాఖానకు పంపిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1,48,466 ఇండ్లను సందర్శించి, 5,19,343 మందిని పరీక్షించగా, 767 అనుమానిత వ్యక్తులను గుర్తించినట్లు డీఎంహెచ్‌వో శ్రీరాం తెలిపారు. వారిని పరీక్షించగా ఐదుగురికి వ్యాధి నిర్ధారణ జరిగి, చికిత్స ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల 27 వరకు సర్వే కొనసాగుతుందని, కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారు సహకరించి ఆశ కార్యకర్తకు వివరాలు తెలుపాలని లేదా మీ సమీప ప్రభుత్వ దవాఖాన డాక్టర్ దగ్గరికి వెళ్లి పరీక్షించుకోవాలని కోరారు.

పంటలను పరిశీలించిన డీఏవో

జడ్చెరువు తండాలో మొక్కజొన్నను పరిశీలిస్తున్న డీఏవో గోవింద్

నిజాంపేట, మార్చి 23: వడగండ్ల వర్షంతో నష్టం వాటిల్లిన పంట పొలాలను డీఏవో గోవింద్ శనివారం పరిశీలించారు. నిజాంపేటతోపాటు ఖాసీంపూర్ తండా, జడ్చెరువు తండాల్లో డీఏవో, ఇన్‌చారి ఏవో రాజ్‌నారాయణ, ఏఈవోలు బృందంగా ఏర్పడి పంటలను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. వాటిని ఉన్నతాధికారులకు నివేదికగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత, కావేరి, రైతులు ఉన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

నర్సాపూర్, మార్చి 23: ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్, గౌరవాధ్యక్షుడు మైసయ్య యాదవ్ కోరారు. శనివారం నర్సాపూర్‌లోని రైతువేదికలో సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మొన్న కురిసిన ఆకాల వర్షాలు, వనగండ్లకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరానికి రూ. 10 వేల పరిహారం ఇవ్వాలన్నారు. బోర్లలో నీళ్లు లేక ఎండిపోయిన పంటలకు ఈ పరిహారాన్ని వర్తింపచేయాలని కోరారు. పంటలకు బీమా కల్పించాలని, దీన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తొందరగా పంట రుణమాఫీ, రైతుబంధు అందజేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, రైతులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడ్డ మహిళ అరెస్టు

- బంగారు నగలు స్వాధీనం
- చోరీలకు పాల్పడితే చర్యలు
- తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

రామాయంపేటలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి, స్వాధీనం చేసుకున్న బంగారు నగలు

రామాయంపేట, మార్చి 23 : చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు, శిక్షలు తప్పవని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. డీఎస్పీ తెలిపిన వివరాలు.. రామాయంపేట బైపాస్ వద్ద శనివారం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ బస్సులో నుంచి మహిళ హ్యాండ్ బ్యాగు వేసుకుని బైపాస్ వద్ద దిగింది. అక్కడ వాహనాలను తనిఖీ చేస్తున్న రామాయంపేట సీఐ వెంకటేశ్ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ మహిళ వద్దకెళ్లి వివరాలు సేకరించారు. మహిళ వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను మహిళా కానిస్టేబుళ్లతో చెక్‌చేశారు. దీంతో అందులో రామాయంపేట బస్టాండ్‌లో ఈ నెల 13న చోరీకి గురైన పది తులాల బంగారు నగలు కనిపించాయి. వెంటనే ఆ మహిళను రామాయంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సదరు మహిళ హైదరాబాద్‌కు చెందిన ఠాకూర్ శారదగా చెప్పింది. పోలీస్‌స్టేషన్‌లో నగలు దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదు ఇచ్చిన నిజామాబాద్‌కు చెం దిన గంగోని గౌతమి ఈ నెల 13న బంధువులతో హైదరాబాద్‌లోని శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణమైంది.

కాగా, నిజామాబాద్ వస్తుండగా బస్సులు సరిగ్గా రాకపోవడంతో తమ బంధువులతో రామాయంపేట బస్టాండ్‌లో దిగింది. అక్కడే ఉన్న నిందితురాలు ఠాకూర్ శారద రామాయంపేటలో బస్సు ఎక్కుతున్న గంగోని గౌతమి పర్సులోని బంగారు నగల హ్యాండ్ బ్యాగును దొంగిలించింది. బస్సు రామాయంపేట నుంచి బైపాస్ బస్సు వెళ్లింది. తన పర్సును చూసుకున్న గౌతమి వెంటనే తిరిగి రామాయంపేటకు వచ్చి పోలీస్‌స్టేషన్‌లో తన బంగారు నగలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి పాల్పడిన మహిళ దొరకడంతో వెంటనే నిజామాబాద్‌లోని ఫిర్యాదురాలు గౌతమికి ఫోన్ ద్వారా రామాయంపేటకు పిలిపించిన ట్లు డీఎస్పీ తెలిపారు. దొంగతనానికి పాల్పడ్డ ఠాకూర్ శారదపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నగలను స్వాధీన చేసుకున్నట్లు డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపారు. విలేకరుల సమవేశంలో ఎస్సై రంజిత్, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుళ్లు నాగభూషణం, సాజిద్, శ్రీను, మౌనిక, హేమలత, లావణ్య తదితరులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలు
- పోషకాహారంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు
- ఐసీడీఎస్ పాజెక్టు డైరెక్టర్ బ్రహ్మాజీ